# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

గురువారం 23 మే 2024

పేజీలు : 8


అమ్మ ఆదర్శ పాఠశాలల్లో

## నాణ్యతతో నిర్మించి, గడువు లోపు పూర్తి చేయాలి



అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

- ఏకరూప దుస్తుల తయారీలో నాణ్యత పాటించాలి
- రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా వరి కొనుగోలు చేయాలి
- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి
- యలాల్ మండలంలో ఆకస్మిక తనిఖీలు చేసిన కలెక్టర్

యాలాల,మేజర్ న్యూస్ (మే 22):

3 లో

# అంగట్లో పసికందుల అమ్మకాలు!

- పీర్జాదిగూడలో ఫస్ట్ ఎయిడ్ ముసుగులో పసికందుల విక్రయాలు..!
- అంగట్లో కూరగాయాలు కొన్నంత సులువుగా పసికందుల విక్రయాలు
- ఆర్ఎంపి శోభారాణితో పాటు స్వప్న అరెస్ట్



స్వప్న



ఆర్ ఎం పి శోభారాణి




శోభారాణి ఫస్ట్ ఏయిడ్ సెంటర్



విక్రయించిన పసికందు

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 22): అంగట్లో కూరగాయాలు కొన్నంత సులువుగా వైద్యం ముసుగులో పసికందుల విక్రయాలకు పాల్పడుతున్న సంఘటన పీర్జాదిగూడలో కలకలం రేపింది. మేడిపల్లి పోలీస్టేషన్ పరిధి పీర్జాదిగూడ రామకృష్ణ నగర్ లోని ఆర్ఎంపీ శోభారాణి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నడుపుతోంది. అయితే శోభారాణి ఆడ బిడ్డలను విక్రయించి సొమ్ము చేసుకుంటూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతోందని అనుమానం వచ్చిన ఓ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు నిఘా పెట్టారు. ముందస్తు పథకంతో ఆమె వద్దకు వెళ్ళి తమకు పిల్లలు లేరని, ఆడ బిడ్డ కావాలని కొన్ని రోజుల క్రితం సంప్రదించారు. దీనికి అంగీకారం తెలిపిన శోభారాణి రూ.4.50 లక్షలకు పాపను ఇప్పిస్తానని బేరం కుదుర్చుకుంది. వారి కోడ్ బాషా లో బైక్ అంటే మగపిల్లాడుడు, స్కూటీ అంటే ఆడపిల్ల అని అర్థం. సరేనన్న సదరు సంస్థ వారు ఆడ్వాన్స్ గా రూ.10 వేలు చెల్లించారు. బుధవారం పాపను అప్పగిస్తానని సదరు సంస్థ ప్రతినిధులను పిలిపించి ఓ మహిళ నుంచి మూడు నెలల వయసున్న పసికందును ఆమె అప్పగించింది. వెంటనే వారు పోలీసులకు ఆర్ఎంపీ నిర్వాకంపై సమాచారం చేరవేయడంతో సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమికంగా విచారించారు. అనంతరం శోభారాణితో పాటు స్వప్న మరి కొందరిని పోలీస్ లు అదుపులోకి తీసుకున్నారు. ఇందులో తన తప్పేమీ లేదని, మానవతా ధృక్పథంతో పిల్లలను సాకడం భారమైన తల్లిని ఆదుకునే క్రమంలో ఆడ బిడ్డను ఇప్పించామని ఆర్ఎంపీ శోభారాణి కన్నీటి పర్యంతమయ్యింది. చివరగా ఎస్ ఐ ప్రభాకర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని నిందితులను పోలీస్ స్టేషన్ కి తరలించారు. అనంతరం తగిన విచారణ జరిపి నిందితుల పై చట్ట పరమైన చర్యలు చేపడుతామని పోలీస్ లు తెలిపారు.

## మంత్రాల చెరువును సందర్శించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 22): బుధవారం మీర్పేట్ మంత్రాల చెరువును స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. ఆరుపదుల వయసులో కూడా అలుపెరుగని బాటసారిలా ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయంగా భావిస్తూ, మండుటెండల్లో మిట్ట మధ్యాహ్నం సూర్యుడు భగభగమంటున్నా కూడా ప్రజాసేవకే అంకితమైన శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ప్రజలు కొనియాడారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో గల మంత్రాల చెరువును మేయర్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డితో కలిసి పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... చెరువుల సుందరీకరణలో భాగంగా పెండింగ్లో ఉన్న పనులను ప్రత్యేకతను పూర్తి చేసి డ్రైనేజీ వాటర్ చెరువులో కలవకుండా తమ చర్యలు తీసుకోవాలని వర్షాకాలంలో ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వివిధ విభాగాల అధ్యక్షులు కార్యదర్శులు కోఆప్షన్ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలకు, బాలింతలకు

## కుళ్లిన కోడిగుడ్ల పంపిణీ

- సైజు కూడా తక్కువే
- గుడ్లు తినకుండా పారవేస్తున్న బాలింతలు,గర్భిణులు
- ఆ అంగన్ వాడిలో గర్భిణీ స్త్రీలకు కుళ్లిన గుడ్లే దిక్కు
- ఎవరి ఆరోగ్యం పాడైతే మాకేంటి మేం కుళ్ళిన గుడ్లే ఇస్తాం
- పై నుంచి వచ్చాయి మేం ఇస్తున్నాం
- అంగన్ వాడి టీచర్ల వివరణ
- నవాబ్ పేట్ మండలంలో ఘటన



నవాబుపేట్, మేజర్న్యూస్(మే22): ఐసిడిఎస్ అధికారుల నిర్లక్ష్యం లబ్ధిదారుల పాలిట శాపంగా మారుతోంది.

3 లో




## మరమ్మతులను పాఠశాలల పునః ప్రారంభం నాటికి పూర్తి చేయాలి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (మే 22) : పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మరమ్మతులను అవసరమైన వసతులను పాఠశాలల పునః ప్రారంభం నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు మొయినాబాద్ మండలంలోని చందానగర్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాగిరెడ్డి గూడలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల సందర్భంగా నిర్దేశించిన మరమ్మతులను పనులను జూన్ 4వ తేదీ వరకు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మిగతా 2లో



# హరీష్ రావు గతాన్ని గుర్తు తెచ్చుకోవాలి

▶▶ గత పదేళ్లల్లో మీరు ఇచ్చిన హామీలు ఎన్ని పూర్తి చేశారో చెప్పాలి ▶▶ ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ అమలు చేసి చూపిస్తుంది

▶▶ ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే అమలైనవి కనిపించడం లేవా.? ▶▶ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రాచమల్ల సిద్దేశ్వర్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 22) : అధికారం చేజారగానే హరీస్ రావు గతాన్ని పూర్తిగా మర్చిపోయినట్లు మాట్లాడుతున్నాడు. 2014, 2019 లలో బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను ఎన్ని అమలు చేశారో ఒకసారి గుర్తు తెచ్చుకోండి... అంటూ తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావుకు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రాచమల్ల సిద్దేశ్వర్ హితువు పలికారు. ఒకవర్గం అని కాకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అనేక హామీలతో ఆశలుపెట్టి అమలు చేయకుండా చేతులెత్తేసింది మీరు కాదా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒకేసారి అమలు చేయాలని డిమాండ్ చేసిన హరీష్‌రావు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చే క్రమంలో మేజర్‌న్యూస్‌తో మాట్లాడిన సిద్దేశ్వర్... రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకసారి గుర్తు తెచ్చుకోవాలన్నారు. రెండు పర్యాయాలు అధికారం అనుభవించిన హరీష్‌కు ఒక్కసారిగా అధికారానికి దూరం కాగానే మెమరీ లాస్ అయ్యినట్లుందని సిద్దేశ్వర్ ఎద్దేవచేశారు. సీఎం పదవి ఆశచూపి ఎస్సీల ఓట్లు, ఉచిత ఎరువుల ఆశచూపి అన్నదాతను, కేజీ టు పీజీ ఉచిత నిర్భంద విధ్య అనే పేరుతో విద్యార్థుల తల్లిదండ్లును, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి పేరుతో నిరుద్యోగ యువతను, వడ్డీ లేని రుణాలు ఇస్తానని ఆడపడుచులను... ఇలా అనేక హామీలు ఇచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన మీ ప్రభుత్వంతో తెలంగాణ సమాజానికి ఎలాంటి మేలు జరుగదని గుర్తించే తెలంగాణ ప్రజలు రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను అధికారంలోకి తెచ్చుకున్నారని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, అస్థవ్యస్తమైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడినపెట్టేందుకు కొంత సమయం పడుతుందని, ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కొంత ఆలస్యమైన మాట వాస్తవమని ఆయన అభిప్రాయపడ్డారు. అంతమాత్రాన అప్పుడే మా ప్రభుత్వం వచ్చి ఐదేళ్లు అయినట్లు హరీష్ రావు అవాక్కులు చెవాక్కులు పేలుతున్నారని ఘాటుగా విమర్శించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు పథకం, రూ.500లకే వంట గ్యాస్, 200 యూనిట్లలోపు వినియోగించే వారికి ఉచిత విధ్యుత్ పథకం వంటి వాటిని అమలు చేసిన కాంగ్రెస్ మిగిలిన హామీలను కూడా త్వరలోనే అమలు చేసి తీరుతుందని సిద్దేశ్వర్ ధీమా వ్యక్తం చేశారు. నువ్వు చేసిన సవాల్ ప్రకారం స్పీకర్ ఫార్మాట్‌లో నీ రాజీనామ లేఖను సిద్ధంగా పెట్టుకోవాలన్న సిద్దేశ్వర్... రాజీనామ చేస్తానని సీస పద్యం రాసుకొచ్చినట్లుగా... వ్యాస రచన పోటీలకు వెళ్లినట్లు ఈ సారి భారీ కాగితంలో వ్యాసాన్ని రాసుకురాకుండా... స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామాను సిద్ధంగా పెట్టుకోవాలని హరీష్‌రావుకు సూచించార్కు.

## మరమ్మతులను పాఠశాలల పునః ప్రారంభం నాటికి పూర్తి చేయాలి

***మొదటిపేజీ తరువాయి...*** అదే విధంగా పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు సౌకర్యం, విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు, తరగతి గదులలో చేపట్టవలసిన మరమ్మతులు, విద్యార్థులు ఆడుకునే ఆట స్థలములలో కావలసిన వసతులు కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో వసతులు చేపట్టడానికి కేటాయించిన నిధులను సద్వినియోగం చేస్తూ పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీర్లకు సూచించారు. పాఠశాలల ఆవరణలో ఉన్న అంగన్‌వాడి కేంద్రాలలో కూడా అవసరమైన వసతులు చేపట్టాలని తెలిపారు. అనంతరం అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా ఎంపికైన పాఠశాలల్లో కూడా అన్నీ వసతులను, సౌకర్యాలను చేపట్టాలని, పాఠశాలల పునః ప్రారంభం నాటికి అన్నీ పనులు పూర్తి చేయాలని, ఎక్కడ ఎలాంటి పోరపాట్లకు తావివ్వకుండా బాధ్యతగా పని చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, ఈఈ పిఆర్ ఇంజనీర్ అధికారులు, ఎంఈవో ఎంకటయ్య, తహశీల్దార్ గౌతమ్‌కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మూత'బడుల ' పునరుద్ధరణ జరిగేనా!

▶▶ మండలంలో 09 ప్రాథమిక పాఠశాలల మూసివేత ▶▶ గ్రామాల్లో పాఠశాలల అడ్రస్ గల్లంతు ▶▶ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటనతో గ్రామాల్లో చిగురిస్తున్న ఆశలు



గ్రామపంచాయతీ భవనంగా ఉపయోగిస్తున్న కొర్రవాని తండా పాఠశాల

మంచాల, మేజర్ న్యూస్ (మే 21) : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయకుండా విద్యార్థులు లేరంటూ మూసివేసిన ప్రభుత్వ పాఠశాలలను తిరిగి పునరుద్దరణ జరిగేనా అంటూ గ్రామాల్లో చర్చ మొదలైంది. రేవంత్ రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ప్రతి గ్రామపంచాయతీకి ప్రభుత్వ పాఠశాల ఉండాలనే నిర్ణయంతో మూసేసిన బడులను తిరిగి పునరుద్దరిస్తామని ప్రకటించిన విషయం విధితమే....

★ తెరచుకునేవెన్నో....

విద్యార్థులు లేరని, గతంలో మండలంలోని మనోహరబాద్, ఆగాపల్లి ఉర్దూ మీడియం, బుగ్గతండా, ఆరుట్ల ఉర్దూ మీడియం, అజ్జినా తండా, ఎల్లమ్మ తండా, కొర్రవాని తండా, సత్తితండా, ఆంబోత్ తండా ఇలా తొమ్మిది పాఠశాలలు మూతబడ్డాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు, సరైనా అవగాహనా కల్పించకపోవడం, ఆంగ్ల మాద్యమంపై ఆకర్షణ వెరసి విద్యార్థుల సంఖ్య క్రమక్రమంగా తగ్గి పాఠశాలలు మూసివేసే పరిస్థితి వచ్చింది. వీటిలో ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ విద్యార్థులు లేకపోవడంతో వాటిని మూసివేసి అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు బదిలీచేశారు. దీంతో మూతబడిన పాఠశాలలో పిచ్చిమొక్కలు మొలచి అధ్వానంగా మారాయి. కొర్రవానితండా, ఆంబోత్ తండా, సత్తితండా తదితర పాఠశాలలను గ్రామపంచాయతీలుగా మార్చారు. దీంతో ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు ఒకప్పుడు ఉండేవని వాటి అడ్రస్‌లు గల్లంతై వాటిని గ్రాపంచాయతీలుగా పిలుస్తున్నారు. పాఠశాలలు మూతపడినప్పటికీ ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులు కొనసాగుతూ డిప్యుటేషన్‌పై ఇతర పాఠశాలల్లో పనిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు మూతపడడంతో కొన్ని గ్రామాల్లోని ప్రజలు వారి పిల్లలను వ్యయప్రయాసకోర్చి ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో పాఠశాలలు లేక విద్యార్థులు కిలోమీటర్ల పైగా నడిచివెళ్లి చదువుకోవాల్సి వస్తుందని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం కిలోమీటరు లోపు ప్రాథమిక, మూడు కిలోమీటర్ల లోపు ప్రాథమికోన్నత, ఐదు కిలోమీటర్ల లోపు ఉన్నత పాఠశాల ఉండాలి. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లోను ఆంగ్ల మాద్యమంలో బోధన చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు స్పందించి తమ గ్రామాల్లోని బడీడు పిల్లలందరినీ పాఠశాలలకు పంపించే విధంగా చర్యలు తీసుకుంటే తిరిగి ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం వస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



మూతపడి వృథాగా ఉన్న సత్తి తండా పాఠశాల

## ఆంజనేయస్వామి ఆలయంలో భక్తుల పూజలు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 22 )ఆమనగల్లు పట్టణంలోని బీసీ కాలనీలో శ్రీ అభయాంజనేయ దేవస్థానం 9వ వార్షికోత్సవం సందర్భంగా గంగాభవాని, బీసీ కాలనీ వాసులు స్వామివారికి ఉదయం అభిషేకం హోమం, అన్నప్రసాద కార్యక్రమ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి వార్డ్ కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య హాజరైదేవాలయ కమిటీ వారి ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అధ్యక్షులు ఎం గలి బాలకృష్ణ కౌన్సిలర్ దంపతులను పూల మాలలు శాలువాతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మసున సత్యనారాయణ, ఉపా ధ్యక్షులు పరమేష్, భీమనపల్లి సత్తయ్య, కోశాధికారి సాయికుమార్, కార్యవర్గ సభ్యులు మసున మురళి, ఎంగలి ప్రసాద్, బా ల్ లింగం, సుధాకర్ పాల్గొన్నారు.

## హైదరాబాదులో సీడ్ మేళాను జయప్రదం చేయాలి

▶▶ రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

▶▶ రైతులకు ఒకే చోట నాణ్యమైన విత్తన కొనుగోలు ఏర్పాటు

▶▶ మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్

యాచారం మేజర్ న్యూస్ ( మే 22): హైదరాబాదులో ఫ్ జే టీఎస్ ఏ యూ యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ రాజేంద్రనగర్ లో మే 24న సీడు మేళాను నిర్వహిస్తుందని మండల వ్యవసాయ అధికారి ఏ సందీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..

అధిక దిగుబడినిచ్చే మరియు ప్రసిద్ధ రకాలు మరియు వివిధ పంటల సంకరజాతులను ప్రదర్శించడానికి మరియు రైతులకు ఒకే చోట నాణ్యమైన విత్తన విక్రయాలు ఏర్పాటు చేయడానికి. వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన కేంద్రం కాకుండా ఉద్యాన మరియు పశువైద్య విశ్వవిద్యాలయాలు, %×జూ=% ఇన్‌స్టిట్యూట్‌లు మరియు పబ్లిక్ సెక్టార్ సీడ్ ఆయా పంటల రకాల విత్తనాల విక్రయాల్ల ఏజెన్సీలు కూడా పాల్గొంటున్నట్లు తెలిపారు. నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసేందుకు సుమారు 2000 రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సీడ్ మేళా గురించి వ్యవసాయం సమాజంలో అవగాహన కల్పించాలని అభ్యర్థించారు.

# రాయితీపై విత్తనాలు

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మే 22): కేశంపేట రోడ్డులోగల ఆగ్రో రైతు సేవా కేంద్రంలో ఫరూఖ్‌నగర్‌మండల రైతులకు రాయితీపై విత్తనాలు అందజేయడం జరుగుతుందని వ్యవసాయశాఖ అధికారి బుధవారం తెలిపారు. 60శాతం సబ్సిడీతో జనుములు, జీలుగ, పచ్చిరొట్టె విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, కావాల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం జీరాక్స్‌తోపాటు ఆధార్‌కార్డును చూపించి విత్తనాలు కొనుగోలు చేయాలని కోరారు.

## కాలనీ వాసుల సమస్యలు త్వరగా పరిష్కరించాలి

ఎల్‌బి నగర్, మేజర్ న్యూస్ ; మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ లో హరిపురి కాలనీ, జనప్రియ గార్డెన్, సరోజినీనగర్ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం ఎమ్మెల్యే కాలనీ వాసులు, అధికారులు, నాయకుల తో కలిసి కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 2 రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి రోడ్లు గుంతల మయం అయ్యాయని , డ్రైనేజీ పొంగిపొర్లి కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షపు నీరు తో తమ కాలనీ లోని ఇండ్లు మునిగిపోతున్నాయని కాలనీవాసులు ఎమ్మెల్యేకు సమస్యలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఏఈ ఈశ్వర్, వాటర్ వార్క్స ఏఈ రామకృష్ణ రెడ్డి, నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఊర్మిల రెడ్డి,గొడుగు శ్రీనివాస్, న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, సాజిద్, రాంనర్సింహా గౌడ్, కంచర్ల శేఖర్, వెంకటేష్ గౌడ్, మహేందర్ రెడ్డి , కాలనీ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో నాణ్యతతో నిర్మించి, గడువులోపు పూర్తి చేయాలి

- ఏకరూప దుస్తుల తయారీలో నాణ్యత పాటించాలి
- రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా వరి కొనుగోలు చేయాలి
- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి
- యలాల్ మండలంలో ఆకస్మిక తనిఖీలు చేసిన కలెక్టర్



ఏకరూప దుస్తుల నాణ్యతను పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

యాలాల,మేజర్ న్యూస్ (మే 22)ః అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనులను నాణ్యతతో నిర్మించి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం ఆయన యాలాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల, ఉర్దూ మాధ్యమ పాఠశాలల ప్రాంగణాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా చేపడుతున్న పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మ ఆదర్శ పాఠశాలలలో భాగంగా మౌలిక సదుపాయాలతో పాటు మంచి నీటి సౌకర్యం, టాయిలెట్స్ మరమ్మత్తులు, విద్యుత్తు పనులను చేపట్టాలన్నారు. పనులు అన్నింటిని మే 30 తేదీల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కింద వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకొని పక్కగా పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. చేపడుతున్న పనులన్ని నాణ్యతగా ఉండాలని,అదేవిధంగా వర్షాలు కురిసే సమయాల్లో లీకేజీలు ఉంటే సరి చేసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో చేపడుతున్న పనులన్నింటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అత్యవసరమైన పనులను గుర్తించి వాటిని చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

**★ ఏకరూప దుస్తుల తయారీలో నాణ్యత పాటించాలి....**

యాలాల మండల కేంద్రంలో సెర్ప్, గ్రామీణాభివృద్ధి సంస్థ సౌజన్యంతో మహిళా శక్తి కుట్టు కేంద్రంలో స్వయం సహాయక సంఘాల సభ్యులచే ఏకరూప దుస్తులు తయారు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులకు సంబంధిత పాఠశాలలో తీసుకున్న కొలతల ఆధారంగా దుస్తులను తయారు చేయాలని తెలిపారు. దుస్తుల తయారీలో నాణ్యతను తప్పక పాటించాలని ఆయన సూచించారు.

**★ రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరించాలి...**

రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వరి ధాన్యాన్ని సేకరించాలని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బెన్నూర్ వరి ధాన్యం సేకరణ కేంద్రాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... వారం రోజుల్లోగా వరి ధాన్యాన్ని సేకరించి రైస్ మిల్లర్లకు చేరవేయాలన్నారు. వరి ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టుకొని వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. 17 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్స్ కు చేరవేయాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం సేకరణ కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. వరి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా 4 వాహనాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు కూలీల సంఖ్యను పెంచి రైస్ మిల్లర్లకు చేరవేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, జిల్లా మేనేజర్ సుగుణబాయి, డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ పాండురంగం, డిఆర్డిఓ శ్రీనివాస్, ఎంపీడీవో పుష్పలత, పంచాయతీరాజ్ ఏఇ వంశీకృష్ణ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రమీల, మల్లమ్మ , తన్వీర్ ఫాతిమా, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.



వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

# గర్భిణీలకు, బాలింతలకు కుళ్లిన కోడిగుడ్ల పంపిణీ

- సైజు కూడా తక్కువే
- గుడ్లు తినకుండా పారవేస్తున్న బాలింతలు,గర్భిణులు
- ఆ అంగన్ వాడిలో గర్భిణీ స్త్రీలకు కుళ్లిన గుడ్లే దిక్కు
- ఎవరి ఆరోగ్యం పాడైతే మాకేంటి మేం కుళ్ళిన గుడ్లే ఇస్తాం
- పైనుంచి వచ్చాయి మేం ఇస్తున్నాం
- అంగన్ వాడి టీచర్ల వివరణ
- నవాబ్ పేట్ మండలంలో ఘటన

నవాబుపేట్,మేజర్‌న్యూస్(మే22)ఃఐసిడిఎస్ అధికారుల నిర్లక్ష్యం లబ్ధిదారుల పాలిట శాపంగా మారుతోంది.పౌష్టికాహారం మాట అటుంచితే నెలవారీగా సరఫరా చేసే గుడ్లు సక్రమంగా ఇవ్వకపోవడం ఒకటైతే కుళ్లిన గుడ్లు ఇవ్వడం గమనార్హం.ఇంటికి తీసుకుపోయిన వారు అనుమానంతో గుడ్లను పగలగొట్టి చూడగా కుళ్ళిపోయి దుర్వాసన రావడం దీంతో అక్కడ ఉన్నా బాలింతలు, గర్భిణీలు నివ్వెరపోయారు.ఇలాంటి గుడ్లు తింటే ఆరోగ్యంగా ఉండడం కాదు కదా ఉన్న ప్రాణం కాస్త ఉడి పోతుందని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారుగ్రామస్తులు. ఈ ఘటన నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామపంచాయతీలో చోటుచేసుకుంది.అంగన్ వాడీ కేంద్రాలకు కుళ్ళిన, నాసిరకం కోడిగుడ్లను సరఫరా చేస్తున్నారు.ప్రభుత్వం అంగన్ వాడీ సెంటర్ల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం, గుడ్లు, పాలతో పాటు పోషకాలు ఉన్న ఆహారాన్ని ఇస్తుంది. గుడ్డు నుంచి పోషకాలు బాగా అందాలంటే గుడ్డు బరువు 44 నుంచి 50 గ్రాముల బరువు ఉండాలని సూచించింది. ఒక్క ట్రే లో ఉన్న గుడ్ల బరువు దాదాపు కిలోన్నర ఉండాలి. కానీ కాంట్రాక్టర్లు 30 గ్రాముల కన్నా తక్కువ బరువున్న నాసిరకం, కుళ్ళిన కోడిగుడ్లను సరఫరా చేస్తున్నా అధికారులు పట్టించుకోవడమే లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.గర్భిణీ లు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని ఉద్దేశంతో నెలలో 16 కోడి గుడ్లను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.అంగన్‌వాడీ కేంద్రాల్లో కోడి గుడ్ల సరఫరా చేసేవారు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీనికి తోడు స్త్రీ శిశు సంక్షేమశాఖ



కుళ్లిన అంగన్ వాడీ గుడ్లు.

అధికారుల నిద్రమత్తు కూడా ఇందుకు తోడవుతోంది. గత 15 రోజుల క్రితం గర్భిణీలకు కుళ్ళిన కోడిగుడ్లను ఐసిడిఎస్ సిబ్బంది పంపిణీ చేశారు.

**★ అక్రమాలకు చెక్ కే..ప్రభుత్వ లోగో...**

అక్రమాలకు చెక్ పెట్టేందుకు 'ప్రభుత్వ లోగో' తో సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేసిన, కాంట్రాక్టర్లు మాత్రం కుళ్ళిన అతి చిన్న సైజు గుడ్లను లోగో తో సరఫరా చేస్తున్నారు. ఇటీవల వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ తదితర కొన్ని అంగన్ వాడీ కేంద్రాలకు గత నెల వచ్చిన నాసిరకం, కుళ్ళిన చిన్న కోడిగుడ్లను కాంట్రాక్టర్లు సరఫరా చేశారు. వాటిని అంగన్వాడీ నిర్వాహకులు గర్భిణీలకు ఇచ్చారు.

**★ ఈ గుడ్లు ఎలా తినాలి...?**

అంగన్ వాడి కేంద్రంలో గుడ్లను తీసుకున్న కొందరు గర్భిణీలు, బాలింతలు ఇంటికి తీసుకెళ్ళి ఉడకబెట్టగా దుర్వాసన రావడంతో వాటిని పారవేశారు.కొందరు తిరిగి అంగన్ వాడి కేంద్రంలో ఇచ్చారు.గర్భిణీలు, బాలింతలు కొందరు ఈ కుళ్లిన గుడ్లు మాకు ఎందుకు...? ఎలా తినాలి మీరు ఇవ్వే తింటారా...?మాకు ఎం అయినా అయితే బాధ్యులు ఎవ్వరు అని నిలదీస్తున్నారు.ఇకనైనా అధికారులు తమ సీట్లకే పరిమితం కాకుండా అంగన్వాడీ సెంటర్లను తనిఖీలు చేయాలని పలువురు గర్భిణీలు, బాలింతలు విజ్ఞప్తి చేశారు.

## తాండూరు టౌన్‌లోని వివిధ ఫర్టిలైజర్ షాపులాల్లో తనిఖీలు

- నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు
- వ్యవసాయ శాఖ అధికారుల హెచ్చరిక

తాండూరు మేజర్ న్యూస్ (మే 22)ః తాండూరు పట్టణంలోని వివిధ ఫెర్టిలైజర్ షాపులను బుధవారం నాడు వ్యవసాయశాఖ అధికారుల తోపాటు ఇంటర్నల్ స్కాడ్ అధికారులు తనిఖీలు చేశారు. పట్టణంలోని హనుమాన్, మనగ్రోమర్, రవిరాజ్, కావేరి, సాయిరాం ,తదితర షాపుల తోపాటు ట్రాన్స్ పోర్ట్ ఏజెన్సీలైన నవత,సప్తగిరి,క్రాంతి,ఎస్‌ఆర్‌ఎంటి,తదితర వాటుని తనిఖీలు చేశారు. ఆయా షాపులు,ట్రాన్స్ పోర్ట్ లల్లో విత్తనాలకు సంబంధించిన రికార్డులను, ధరల పట్టికలను పరిశీలించారు. రైతులు తమ షాపులల్లో విత్తనాలు, ఫెర్టిలైజర్స్ కొనుగోలు చేసినప్పుడు రశీదులు ఇవ్వాలని అధికారులు షాపుల వారికి ఆదేశించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ తనికీలల్లో వ్యవసాయ శాఖ అధికారులు వినోద్ కుమార్,రుద్రమూర్తి, రజిత, తదితరులు ఉన్నారు.

## ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆలయ అభివృఎద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ లోని శివాలయం – నల్ల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఆలయం, ఆలయ ముఖద్వారం గురించి చర్చించడం జరిగింది. అదే విధంగా 31, 32, 33 డివిజన్ల లోని సమస్యల గురించి కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ పితాని శ్రీనివాసరావు, ఎమ్. వెంకటేశ్వర రావు, డాలినాయుడు, లక్ష్మణ, రమణ, ఎన్.బాలకృఎష్ణ, రామచంద్రనాయక్, శేషప్రసాద్, సత్యనారాయణ, సుధాకర్, సుదర్శన్, ప్రభాకర్ రెడ్డి, సాంబశివరెడ్డి, నాగభూషణం, ఉష, 31, 32, 33 డివిజన్ల ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు రాజీవ్ గృఎహకల్ప వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై హిమాయత్ నగర్ జలమండలి డీజీఎంకు వినతి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వర్షాకాలం రానున్న నేపథ్యంలో బస్తీలలో నెలకొని ఉన్న మంచినీరు ,డ్రైనేజీ, మ్యాన్ హోల్ సమస్యలను పరిష్కరించాలని జలమండలి డీజీఎం సన్యాసిరావు, మేనేజర్ మహేందర్ రెడ్డి లకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ ఆధ్వర్యంలో బస్తీ వాసులు వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు రామన్ గౌడ్ మాట్లాడుతూ... బస్తీ వాసులు పూర్ణచంద్రరావు, జోసెఫ్ లు తెలిపిన సమస్యలను జలమండలి అధికారులు తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ కు పక్కనే ఉన్న భగీఖాన బస్తీలో ఉన్న కలుషిత త్రాగు నీటి సమస్యను, వైఎంసిఏ చౌరస్తా, హిమాయత్ నగర్ వై జంక్షన్ లో పొంగిపొర్లుతున్న డ్రైనేజ్ సమస్యను, మ్యాన్ హోల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి కమిషనర్ వర్షాకాలానికి ముందే బస్తీలలో ఈ సమస్యలను పరిష్కరించాలని పదేపదే చెబుతున్న విషయం అందరికి తెలిసిందేనని అన్నారు. ఈ సమస్యలు ప్రతి ఏటా వర్షాలు పడుతున్న సమయంలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వాపోయారు. కనుక జలమండలి, సేవరేజ్ అధికారులు సమన్వయంతో వర్షాలు ప్రారంభం అయ్యే మునుపే ఈ సమస్యలపై దృఎష్టి పెట్టి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే మళ్లీ అవే సమస్యలు వునరావృఎతమై ప్రజలతో పాటు పిల్లల ప్రాణాలు సైతం పోయేటువంటి అవకాశం ఉన్నదని అధికారులను హెచ్చరించారు. తక్షణమే బస్తీ వాసులు తెలిపిన సమస్యలపై పరిష్కారం దిశగా సన్నద్ధమవ్వాలని రామన్ గౌడ్ అధికారులను ఆదేశించారు. లేనిపక్షంలో తాము జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం ఎదుట తమ నిరసనను సైతం తెలిపేందుకు వెనకాడమని హెచ్చరించారు.

## ఎలోర్డా కప్ పోటీల్లో బంగారు పతకాన్ని సాధించిన బాక్సర్ నిఖత్ జరీన్‌ను సన్మానించిన కమిషనర్ రోనాల్డ్ రోస్

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) బాక్సర్ నిఖత్ జరీన్ జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ను మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా నిఖత్ జరీన్ ను జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోజ్ సన్మానించారు.ఇటీవల కజకిస్తాన్ లో జరిగిన ఎలోర్డా కప్ పోటీల్లో 52 కేజీల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో విజేతగా నిలిచి బంగారు పతకాన్ని సాధించిన బాక్సర్ నిఖత్ జరీన్ ను బుధవారం తన ఛాంబర్ లో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. విజేతగా నిలిచి బంగారు పతకాన్ని సాధించినందుకు అభినందించారు.

ముమ్ముందు హైదరాబాద్ పేరు ప్రతిష్టలు దిశ, దిశల వ్యాపించేలా, దేశగౌరవం ఇనుమడించేలా బాక్సింగ్ క్రీడలో మరింత రాణించాలని కమిషనర్ అభిలాషించారు.ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని, క్రీడారంగ అభివృఎద్ధికి జిహెచ్ఎంసి కూడా కృఎషి చేస్తున్నది. బాలబాలికల క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక సమ్మర్ కోచింగ్ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టినట్లు కమిషనర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి స్పోర్ట్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఆర్. ప్రేమ్ రాజ్, మాజీ ట్రెజరర్ కె .మహేశ్వర్, తెలంగాణ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాబురావు సాగర్,పాల్గొన్నారు.

# కోకాపేట్ నడిబొడ్డున నాలా ఆక్రమణ



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 22) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ ప్రధాన కూడలిలో నాలాను ఆక్రమించి స్నాప్ 224 షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించారు. సర్వే నెంబర్ 133 లోని నాలాను సదరు షాపింగ్ కాంప్లెక్స్ కింద నాలాను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు జల్లి వెంకటేష్ రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా పెడచెవిన పెట్టారని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ యంత్రాంగమే అక్రమార్కులకు కొమ్ము కాస్తుందని అసహనం వ్యక్తం చేశారు. నాలాలను చెరువులను కాపాడాల్సిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులే అక్రమార్కులకు వత్తాసు పలుకడంతో గండిపేట్ మండలంలోని పలు చెరువు, నాలాలు అంతరించిపోయాయని వెల్లడించారు. తాజాగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ ప్రధాన కూడలిలో స్నాప్ 224 అనే సంస్థ గత సంవత్సరం నుంచి నిర్మాణాలు చేపడుతుంటే ఇటు నార్సింగి



మున్సిపాలిటీ టౌన్‌ప్లానింగ్ అధికారులు కానీ, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు కానీ నాలాను సందర్శించిన పాపన పోలేదని అన్నారు. ఈ విషయాన్ని గతంలో నార్సింగి మున్సిపాలిటీలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు. ఆ నిర్మాణం పూర్తి కావచ్చిందని, నాలా అంతరించి పోయిందని అన్నారు. ఈ నాలా మున్సిపాలిటీ పరిధిలోని నల్ల చెరువు నుంచి మూసీ నదిలోకి వెళ్లే ప్రధాన నాలా కావడంతో దీని మూసివేయడం వల్ల వర్షా కాలంలో నీరు మూసీలోకి పోవడానికి వీలు లేకుండా చేశారని అన్నారు. ఇప్పట కైనా దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి నాలాను పరిరక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేని యెడల ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించారు.



# వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలి

### మీర్‌పేట్ నగర పాలక సంస్థ కమిషనర్ చంద్రశేఖర్





బాలాపూర్ మేజర్ న్యూస్( మే 22):భవిష్యత్తులో రానున్న వర్షాలు వల్ల ప్రజలు ఎవ్వరు ఇబ్బంది పడకుండా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను అవస్థల నుండి తప్పించాలని మీర్పేట్ మునిసిపల్ కమిషనర్ బి చంద్రశేఖర్ అధికారులను కోరారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులు సిబ్బందితో వర్షాకాల పరిస్థితులపై తీసుకోవలసిన చర్యల గురించి సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారు. ప్రతి ఇంటిలో చెత్తను పోగు చేయకుండా నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోనున్నట్లు పరిశీలించాలని అన్నారు. అదేవిధంగా మ్యాన్ హోల్స్ పై మూతలు లేకుంటే తక్షణమే ఏర్పాటు చేయుటకు ఇంజనీరింగ్ అధికారులు శానిటేషన్ ఇన్స్పెక్టర్ రెస్క్యూటివ్ మెంబర్లు వెంటనే స్పందించుటకు ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఈ పి. వెంకన్న, ఏఈ బి శ్రీనివాసులు, మేనేజర్ వెంకటరెడ్డి, రెవెన్యూ అధికారి అంజన్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమేష్, రెస్క్యూటివ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే గ్రామపంచాయతి ఎన్నికలు నిర్వహించాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘానికి తాజా మాజీ సర్పంచుల సంఘం రాష్ట్రకమిటి వినతి




కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 22): తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతిలలో సర్పంచ్‌లు వివిధ అభివృద్ధి పనులు పూర్తిచేసి నేటికీ బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నట్లు సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జి.పిలకు బకాయి ఉన్న పెండింగ్ బిల్లులను విడుదల చేశాకే గ్రామపంచాయతి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి వినతిపత్రం సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర కమిటి, జేఏసీ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్‌ల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ మేరకు లక్ష్మీనర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పంచాయతి పాలకవర్గాలు సమిష్టిగా వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, డంపింగ్ యార్డులు, సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు, వీధిలైట్ల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ, క్రీడా ప్రాంగణాలు తదితరఅనేక కార్యక్రమాలు విడతల వారీగా చేపట్టి ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా సర్పంచుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అనేక వ్యయప్రయాసల మధ్య గ్రామాలను అభివృద్ధి పదంలో తీసుకెళ్లిన సర్పంచులకు బిల్లుల చెల్లింపులలో గత, ప్రస్తుత ప్రభుత్వాలు జాప్యం వహించి సర్పంచులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. పెండింగ్ బిల్లుల విషయమై ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రాలు అందించిన పరిష్కారానికి నోచుకోలేదని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ దగ్గర పడుతున్న నేపథ్యంలో సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ ఎన్నికల సంఘం కమిషనర్ పార్థసారథికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసినవారిలో తమతో పాటు ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్, ఉపాధ్యక్షుడు గుంటి మధుసూధన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, సముద్రాల రమేష్, పంబ కరుణాకర్, రామకృష్ణ,శ్రీనివాస్ తదితరులున్నట్లు లక్ష్మీనర్సింహ్మారెడ్డి తెలిపారు.

# ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో యువకుడి మృతి



తలకొండపల్లి, మేజర్ న్యూస్ (మే 22) : ఆర్టీసీ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన సంగటనలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు, గ్రామస్తుల వివరాల ప్రకారం మండల పరిదిలోని చౌధర్ పల్లి గ్రామానికి చెందిన కూరాకుల మల్లేష్ తన స్వంత పనిమీదా ఆమన్‌గల్లుకు వెళ్లి పని ముగించుకొని ద్విచక్రవాహనంపై చౌధర్‌పల్లి గ్రామానికి తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో జంగారెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఎదురుగావస్తున్న మహేశ్వరం డిపోకు చెందిన సంతోష్‌నగర్ ఆమన్‌గల్ రూటకు చెందిన బస్సు మల్లేష్ బైకును బలంగా ఢీకొట్టడంతో మృతుడు మల్లేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు మల్లేష్‌కు బార్య వరలక్ష్మితో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని బార్య వరలక్ష్మి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో ఆయాగా విధులు నిర్వహించి కుటుంబ పోషనలో తన భర్తకు సహకారంగా ఉంటుందని, కుటుంబానికి పెద్దదిక్కైన మల్లేష్ మృతితో అతని కుటుంబం వీదిన పడిందని గ్రామస్తులు తెలిపారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన మల్లేష్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. పోస్టుమార్టం నిమిత్తం మల్లేష్ మృత దేహాన్ని పోలీసులు కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. మల్లేష్ మృతితో చౌధర్‌పల్లి గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి.

# టీపీసీసీ లీగల్ సెల్ వైఎస్ చైర్మన్‌గా జగన్ మోహన్ రెడ్డి



కందుకూరు,మేజర్ న్యూస్ (మే 22): టీపీసీసీ లీగల్ సెల్ వైఎస్ చైర్మన్‌గా రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, జైత్వారం గ్రామానికి చెందిన ఎర్రబైరు జగన్ మోహన్ రెడ్డి ని ప్రకటించారు. బుధవారం టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ చేతుల మీద నియామక అందుకున్నట్లు జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. తనను నియమించిన టీపీసీసీ నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్రంలో మరోసారి బిజెపి ప్రభుత్వమే

### మొహమ్మద్ నయీమ్ అడ్వకేట్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 22):కేంద్రంలో మరోసారి బిజెపి ప్రభుత్వమే వస్తుందని రంగారెడ్డి జిల్లా బిజెపి మైనార్టీ నాయకులు మొహమ్మద్ నయీమ్ (అడ్వకేట్) అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి ప్రజలను దోచుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారని,అదేవిధంగా ఆరు నెలల్లో సీఎం రేవంత్ రెడ్డి ఉత్తుత్తి వాగ్దానాలు చేసి, ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.పదేళ్లలో బిజెపి ప్రభుత్వం దేశంలో మంచి పాలన అందించిందన్నారు. మోదీ పాలనలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన అగ్రదేశాల సరసన నిలిచిందన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిజెపిని ఆదరించి, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.అలాగే చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచి బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 22):11కేవి, శ్రీరామ కాలనీ ఫీడర్ లో మరమ్మత్తుల కారణంగానేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పహాడీ షరీఫ్ ఏఈ ఎల్ వి సత్యనారాయణ తెలిపారు. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు బృందావన్ కాలనీ, శ్రీరామ కాలనీ,రిలయన్స్ కాలనీలో అంతరాయం ఉంటుందన్నారు.అలాగే మధ్యాహ్నం 11కేవి జల్ పల్లి ఫీడర్ మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 2 గంటల నుండి 3:30 గంటల వరకు జల్ పల్లి గ్రామం,బేవర్లిస్ వెంచర్, సాదత్ కాలనీ,పటేల్ కాలనీ,బాలాజీ కాలనీ,వెంకటేశ్వర కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు.ఈ విద్యుత్ అంతరాయం పట్ల ప్రజలు సహకరించాలని కోరారు పహాడీ షరీఫ్ ఏఈ సత్యనారాయణ.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- మత్తు పానీయాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు
- బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వెంకటేశం




సమావేశంలో మాట్లాడుతున్న బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వెంకటేశం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 22)ః మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు జిల్లా బాల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గంగారం కాలనీలో మత్తు పదార్థా లు వాడకం మరియు పిల్లలకు మద్యం అమ్మకం నిషేధం అనే అంశంపై అవగాహ న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వెంకటేశం హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఉద్దేశించి బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వెంకటేష్ మాట్లాడు తూ... నేడు యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నేడు యువత సోషల్ మీడియా మరియు టెక్నాలజీ ప్రభావంతో పిల్లలు మత్తు పదార్థాలకు, మత్తు పానీయాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుం టున్నారని అన్నారు. పిల్లలు మరియు యుక్తవయసులో మాదకద్రవ్యాల కు అలవాటు పడి చదువుపై శ్రద్ధ పెట్టడం లేదని దానివలన బడి మానేసి చెడు అలవా ట్లకు బానిసలు అవుతున్నారని తెలిపారు. నేడు యువత మరియు విద్యార్థులు చాలా మంది రోజువారీ లైంగిక, శారీరక మరియు మానసిక వేధింపుల చక్రాలను ఎదుర్కోవడానికి లేదా పేదరికం నుండి తప్పించుకోవడానికి వినోదం మరియు జల్సాల కోసం మాదకద్రవ్యాలను ఉపయోగిస్తున్నారని దీనిని అరికట్టవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల యువత మరియు విద్యార్థులలో మార్పు కచ్చితంగా వస్తుంద ని తెలిపారు. పిల్లలు వీటికి అలవాటు పడకుండా తల్లిదండ్రులు పిల్లలను, ప్రవర్తనను ఎప్పుడు గమనిస్తూ ఉండాలని దాని ద్వారా పిల్లలలో మార్పు రావడానికి అవకాశం ఉంటు ందని గ్రామాల్లో మరియు పట్టణాలలో సంబంధిత షాపు యజమానులు పిల్లలకు మత్తు పానీయాలను విక్రయించరాదని ఒకవేళ పిల్లలకు మత్తు పదార్థాలు విక్రయిస్తే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ.. బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో పిల్లలకు మత్తు పదార్థాలు వాడకం మరియు అమ్మకం నిషేధం వంటి అంశాలపై జిల్లాలో బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నామని ఒకవేళ పిల్లలకు మద్యం విక్రయించినట్లు తెలిస్తే సంబంధిత యజమానిపై ఎక్సేంజ్ శాఖ వారికి ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాక బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా చర్యలు బాల కార్మికులుగా తయారవ్వకుండా మొదలైన అంశాలపై శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకటేశ్వరమ్మ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి శ్రీకాంత్, ఎక్సైజ్ శాఖ అధికారి వీరాంజనేయులు, ఏ హెచ్ టి యు కానిస్టేబుల్ అలీముద్దీన్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ రాజు నాయక్ బాల పరిరక్షణ సిబ్బంది వనమాల, వీరమ్మ మరియు సంబంధిత యజమానులు హాజరు అయ్యారు.



# తండాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన

- గిరిజన తండాలపై నిర్లక్ష్యం చేయడం సరైనది కాదు
- పిఎస్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్
- విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ఆందోళన



విద్యుత్ శాఖ కార్యాలయంలో నిరసన తెలుపుతున్న గిరిజనులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 22)ఃగిరిజన తండాలలో విద్యుత్ సమస్యలు కొన్ని సంవత్సరాలుగా నెలకొని ఉన్న విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదంటూ గిరిజన తండావాసులు బుధవారం పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కుల్కచర్ల విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. కుల్కచర్ల మండల పరిధిలో ఘనపూర్ గ్రామపంచాయతీ అనుబంధ తండాలు సుబ్యా నాయక్ తండా, సక్రియ నాయక్ తండా, గోప్య నాయక్ తండాలో గిరిజనులు కరెంటు లేక సమయానికి విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఎన్నిసార్లు చెప్పినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదంటే వాపోయారు. అనంతరం స్థానిక ఏఈ సాయి కృష్ణకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత పది సంవత్సరాల నుండి ఈ సమస్య ఉందని చెప్పగా విద్యుత్ చేయి నిర్లక్ష్యం వహిస్తున్నాడు గోప్యానాయక్ తండాలో పాఠశాలకు కరెంటు వసతి లేక గతంలో ఉన్నత అధికారుల దృష్టి కూడా తీసుకెళ్లడం జరిగింది ప్రజాప్రతినిధుల దృష్టి కూడా తీసుకెళ్లడం జరిగింది. కానీ సమస్య పరిష్కరించడం లేదు సకల నాయక్ తండాలో స్తంభాలు గుడి నుంచి తండ వారకు వెయ్యిలి తండాలో మరియు స్తంభాలు వేయాలి మరియు సుబ్యా నాయక్ తండాలో పుట్టపాడు లైన్ లో చెట్ల మధ్యల ఉండడంతో ఉండడంతో గాలివానకు వెంటనే తెగిపోవడం కరెంటు పోవడం తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయి. పోకుండా ఉండాలంటే బండవెల్కిచర్ల లైన్ కలపాలి అతి దగ్గరలో ఉన్న లైన్ వదిలేసి పుట్టపాడ్ లైన్ వేసి తీవ్ర ఇబ్బందులు నెలకొంటున్నాయి. అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్య పరిష్కరించలాన్నారు. నేను ఏడల పెద్ద ఎత్తున అందాల కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు చీపిరి రాములు, తండావాసులు భోజ్య నాయక్, శ్రీధర్ నాయక్, రాజ నాయక్, విజయ్, పాండే నాయక్, మైబు, కొండ నర్సింలు, రత్నమ్మ, చంద్రనాయక్, శంకర్ నాయక్, తండా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



పిఎస్‌పిఎస్ ఆధ్వర్యంలో ఏఈకి వినతిపత్రం అందిస్తున్న గిరిజనులు.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ కార్పొరేటర్

## కార్పొరేటర్ జక్కా పద్మా రాములు

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 22)ః బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ జక్క పద్మా రాములు, కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లోకి అడుగిడుతున్న కార్పొరేటర్ పద్మ రాములు బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో అనేక మంది చేరుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, బొమ్మక్ సుగుణ, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొత్త సుశాంత్ గౌడ్, బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, నాయకులు బొమ్మక్ బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేస్తే

# కఠిన చర్యలు తీసుకుంటాం

- మండల వ్యవసాయ అధికారి వీరస్వామి



మండల వ్యవసాయ అధికారి వీరస్వామి

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మే22): రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని మండల వ్యవసాయ అధికారి వీరస్వామి తెలిపారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను విక్రయించిన వారిపై చర్యలు ఉంటాయని, ఫర్టిలైజర్ షాప్‌లను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. ముఖ్యంగా అన్నదాతలను మోసం చేసే నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఫర్టిలైజర్ షాప్ యజమానులను హెచ్చరించారు.

# నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించిన డీఎల్‌పీవో




నర్సరీని పరిశీలిస్తున్న డీఎల్‌పీవో శంకర్‌నాయక్

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 22): కొడంగల్ మండలంలోని హుసేన్‌పూర్ గ్రామ పంచాయతీలో డీఎల్‌పీవో శంకర్‌నాయక్ బుధవారం హరితహారం నర్సరీ, పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటిక, డంపింగ్ యార్డును తనిఖీ చేసి పంచాయతీ కార్యదర్శికి సూచనలు చేశారు. నర్సరీ, పల్లె ప్రకృతి వనాల్లో ఎప్పటికప్పుడు గడ్డిని తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొండన్న, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ బసప్ప పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- శ్రీ రామలింగేశ్వర కళాశాల ప్రిన్సిపల్ కామేశ్వరి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 22)ఃరేపటి నుండి ఈనెల 31 వరకు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర సప్లమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శ్రీ రామలింగేశ్వర కళాశాల ప్రిన్సిపల్ కామేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఉదయం ప్రథమ సంవత్సర విద్యార్థులకు 9.00 గంటల నుంచి 12.00 గంటల వరకు, మధ్యాహ్నం ద్వితీయ సంవత్సర విద్యార్థులకు 2.30 నుండి 5.30 వరకూ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రానికి అరగంట ముందే విద్యార్థులు చేరుకోవాలని తెలిపారు. మొదటి సంవత్సరంలో 824, రెండవ సంవత్సరంలో 394 మంది మొత్తం 1218 విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు.

# నేడు పాంబండ గిరి ప్రదక్షణలో పాల్గొననున్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 22)ఃకుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ గిరి ప్రదక్షణలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ప్రతి పౌర్ణమి రోజు ఇక్కడ హిందూ బంధువుల ఆధ్వర్యంలో పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి గిరి ప్రదక్షణ నిర్వహిస్తున్నారు. గురువారం పౌర్ణమి సందర్భంగా పాంబండ గిరి ప్రదక్షణ నిర్వహిస్తున్నారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభం కానున్న ఈ గిరి ప్రదక్షణలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

# చెరువులో నీరున్నా...ప్రయోజనం సున్నా

**- డ్రైనేజీ నీటితో కలుషితమవుతున్న చెరువులు - చెరువుల నియంత్రణలో అధికారులు,ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 22):బాలాపూర్ మండల పరిధిలోని జల్ పల్లి పరిసర ప్రాంతాల చెరువులు మురుగు కూపాలుగా మారుతున్నాయి. చెరువుల్లో మురుగు నీరు, కలుషిత జలాలు కలవకుండా చర్యలు చేపట్టాల్సిన అధికారులు,ప్రజాప్రతినిదులు పట్టించుకోవడం లేదు.ఫలితంగా చెరువులు విషపూరితంగా మారుతున్నాయి.పలు కాలనీ నుంచి కలుషిత, డ్రైనేజీ నీటిని నేరుగా వాటిలోకి వదులుతుండడంతో చెరువు నీళ్లు దుర్గంధ భరితంగా మారుతున్నాయి.దీంతో చెరువుల నిండా నీరున్నా వాటిని వాడుకోవడానికి పనికి రాకుండా పోతున్నాయి. ఇంత జరుగుతున్నా వాటిని నియంత్రించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.ఒకప్పుడు స్థానిక ప్రజలకు సాగు,తాగు నీరు అందించిన చెరువుల్లోని నీరు ప్రస్తుతం పూజకు పనికి రాని పువ్వులుగా మారాయి.వర్షం నీటితో నిండు కుండలా ఉండాల్సిన చెరువులను కనీసం మిషన్ కాకతీయ కింద చెరువుల్లో పూడికతీత పనులు కూడ చేపట్టడం లేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.పాలకుల నిర్లక్ష్య ధోరణి వల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరని పరిస్థితి నెలకొంది. చెరువుల్లో మురుగు, కాలుష్య జలాలు చేరడంతో కనీసం మూగజీవాలకు దాహం తీర్చని స్థితిలో ఉన్నాయి.జల్ పల్లి పరిధిలోని పెద్ద చెరువు, షాహిన్ నగర్ లోని బుర్హాన్ ఖాన్ చెరువు,గుర్రం చెరువు, బాలాపూర్ పెద్ద చెరువు లు గతంలో ఎన్నో ఏళ్లుగా స్థానిక ప్రజల అవసరాలను తీర్చాయి. కాగా ఈ చెరువుల పరిస్థితి ప్రస్తుతం కలుషిత నీటితో కంపుకొడుతున్నాయి. మురుగు కుంటల్లా మారాయి. అదేవిధంగా జల్ పల్లి మున్సిపాలిటి పరిధిలోని చెరువులు కూడ వర్షాకాలంలో వరద నీటితో నిండినా ఉపయోగం లేకుండా పోతోంది. చెరువుల్లో నీరు నిరుపయోగంగా మారడంతో పాలకుల నిర్లక్ష్యం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చెరువుల్లో నీరు పశువుల దాహం తీర్చటానికి, బట్టలు ఉతకటానికి, స్నానాలు చేయటానికి కూడ ఉపయోగపడని విధంగా మారిపోయాయి.చెరువుల సుందరికీకరణలో భాగంగా వాటి పరిసరాల్లో పచ్చదనాన్ని పెంపొందించి అందంగా తీర్చిదిద్దుతామని ప్రచారం చేసుకునే ప్రజాప్రతినిధులు మందుగా చెరువు నీటి శుద్దికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతూన్నారు.మురుగునీటీతో కంపు కొడుతున్న చెరువు పరిసరాల్లోకి వెళ్లాలంటేనే ముఖానికి మాస్కు ధరించాల్సిన పరిస్థితి నెలకొంది.

:చెరువుల్లోకే నేరుగా డ్రైనేజీ పైపులు:

పాలకుల నిర్లక్ష్యం కారణంగా నేడు బాలాపూర్ మండల పరిధిలో ని జల్ పల్లి పెద్ద చెరువు, బుర్హాన్ ఖాన్ చెరువు, గుర్రం చెరువులు పూర్తిగా డ్రైనేజీ నీటితో కలుషితమవుతున్నాయి. ఒక్కసారి నీటితో నిండితే ఐదేళ్ల పాటు సాగుతో పాటు సంపూర్ణ భూగర్భ జలాలు అందించే ఈ చెరువులు కలుషితం కావటానికి పాలకుల అలసత్వమేనని స్థానికులు వాపోతున్నారు. స్థానికంగా ఉన్న పలు కాలనీల డ్రైనేజీ పైప్‌లైన్‌లను నేరుగా చెరువులోకి కలపటంతో చెరువు నీరు మొత్తం కలుషితమవుతున్నాయి. రోజురోజుకూ చెరువులో చేరుతున్న మురుగు వల్ల ఆ నీటిని తాకలేని పరిస్థితి నెలకొంది. చెరువు సమీపంలో కొత్తగా ఏర్పడుతున్న కాలనీల నుంచి వచ్చే డ్రైనేజీ నీరు బయటికి పంపించటానికి చేపట్టాల్సిన చర్యలు తీసుకోకపోవడంతో కాలనీ వాసులు డ్రైనేజీ పైప్‌లైన్లను చెరువు పరిసరాల వరకు ఏర్పాటు చేసి వదిలేస్తున్నారు. దీంతో అక్కడి నుంచి మురికి మొత్తం చెరువులోకి ప్రవేశించి చెరువు నీరు కలుషితమవుతోంది.జల్ పల్లి పెద్ద చెరువులో జల్ పల్లి పాత గ్రామం, నూతన కాలనీలు, వాదీ ఏ ముస్తఫా, వాదీ ఏ హదిస్, మామిడి పల్లి, ఆర్ఆర్ మసాలా వద్ద ఉన్న పరిశ్రమల వ్యర్థ జలాలు, పహాడిషరీఫ్, గ్రామాల మురుగు నీరు మొత్తం జల్ పల్లి చెరువులోకి చేరుతుంది, బుర్హాన్ ఖాన్ చెరువులో ఉస్మాన్ నగర్, అలియన్ కాలనీ, హబీబ్ కాలనీ, వాదీ ఏ ఓమర్, మరో పది బస్తీలా మురుగు నీరు చేరుతుంది, బాలాపూర్ పెద్ద చెరువులో మల్లా పూర్, సుల్తాన్ పూర్, పరిసర కాలానీల మురుగు నీరు చేరుతుంది.గుర్రం చెరువు లో బార్కస్, సలాల, కొత్త పేట్, గ్రీన్, డ్రీమ్, సిటీలు, మెట్రో సిటీ, సిపిఎన్ఆర్, నక్షత్ర, బాలాపూర్ గ్రామంలో ని మురుగు నీరు చేరుతుంది. ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా చెరువుల సుందరికరణ కు బదులు మురగు నీరు చెరువులలో వెళ్ళ కుండా ప్రత్యేక లైన్ వేసి మురుగు నీరు చెరువులలో చేరకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన ఇర్విన్ పాఠశాల 22మంది విద్యార్థులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 22): మాడ్గుల మండలం ఇర్విన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 22మంది విద్యార్థినీ, విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వతాలు, టియూటిఎఫ్ ఉపాధ్యాయసంఘం రాష్ట్ర కోశాధికారి పులికంటి మొగులయ్యలు తెలిపారు. ప్రతియేటా కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పరీక్షలో ఇర్విన్ జడ్‌పిహెచ్‌ఎస్‌కు చెందిన 22మంది విద్యార్థులు అర్హత సాధించి రంగారెడ్డి జిల్లాలోనే ద్వితీయస్థానంలో నిలిచినట్లు వారు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మాడ్గులలో ఒక ప్రకటన ద్వారా నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన విద్యారుల్లో ఇర్విన్ తాజా మాజీవార్డుసభ్యులు కొప్పుల శివరాజ్‌గౌడ్ కుమారుడు కొప్పుల సాయిచరణ్‌గౌడ్‌తో పాటు జడ్‌పిహెచ్‌ఎస్‌కు చెందిన మరో 21మంది విద్యార్థినీ, విద్యార్థులున్నట్లు వివరించారు. ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థికి ప్రతినెల వెయ్యి రూపాయల చొప్పున 5 సంవత్సరాల వరకు కేంద్ర ప్రభుత్వం ఉపకారవేతనాన్ని అందిస్తుందని తెలిపారు. ఇప్పటికే తమ పాఠశాలకు చెందన 48మంది విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపికై స్కాలర్‌షిప్‌లు పొందుతుండగా ఇటీవల ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన పరీక్షలో 22మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు పర్వతాలు, టియూటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి పులికంటి మొగులయ్యలు తెలిపారు.

## శాసన మండలికి ప్రశ్నించే గొంతుకను పంపుదాం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మే 22): శాసన మండలిలో ప్రశ్నించే గొంతుక ప్రేమేందర్‌రెడ్డి అని, అలాంటి వ్యక్తులను చట్ట సభలకు పంపడం ద్వారా మన సమస్యలను పరిష్కరింపజేసుకుందామని బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో ప్రేమేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. సిద్దాంతంకోసం ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న వ్యక్తి ప్రేమేందర్‌రెడ్డి అని, అలాంటి వ్యక్తిని చట్ట సభకు పంపితే ప్రజాస్వామ్య విలువలు కాపాడినవారమవుతామన్నారు. ప్రజలు బీజేపీ బలపరిచిన ప్రేమేందర్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌతంరావు, గిరివర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలోని ఐదవ వార్డులో జోరుగా అక్రమ నిర్మాణాలు

**- పట్టించుకోవడంలో అధికారుల విఫలం - పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్న కార్పొరేటర్, ఉన్నతాధికారులు**

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు జీ ప్లస్ టూకు.. నిర్మాణాలేమో జీ ప్లస్ 5 కు చేస్తున్నారు.. రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీ లో లేని విధంగా బీజేఎంసీలో ఈ తంతు కొనసాగుతుంది. ఇలా అక్రమ నిర్మాణదారులు ఇలా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపట్టి ఇటు రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం చేకూరుస్తున్నారు. కార్పోరేషన్‌లో పెద్ద సంఖ్యలో అనుమతులు లేని భవంతులు నిర్మితమవుతున్నాయి. అయినా అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. కార్పోరేషన్ పరిధిలోని ఐదవ వార్డులోని హైదర్‌షాకోట్ కపిలానగర్ కాలనీలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. అనుమతులు తీసుకోకుండా భవన నిర్మాణదారులు నిర్మిస్తున్నారని స్థానికులు తెలుపుతున్నారు. రెండంతస్తుల వరకు అనుమతులు తీసుకొని ఆరు నుంచి ఏడు అంతస్తులు నిర్మిస్తున్నారు. స్థానికంగా ఓ కార్పొరేటర్ ఈ నిర్మాణాలకు సహకరిస్తున్నారు. ఇలా కార్పొరేటర్, అధికారులు నిర్మాణాలకు సహకరించడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# నేడు విద్యుత్ నిలిపివేత



ఆమనగల్లు, మేజర్ న్యూస్( మే 22 )ఆమనగల్లు విద్యుత్ సబ్ డివిజన్ లోని ఈనెల 23.05.2024 నాడు 11కెవి జంగా రెడ్డిపల్లి లైన్ ప్రాంతంలో చెట్లు తొలగించే కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంత ఫీడర్ పైన ఉన్న ఇండస్ట్రీస్ కి ఉదయం 9.00 గం.ల నుండి మధ్యాహ్నం 12.00 గం.ల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందినీ కరెంట్ ఏఈ సీతారాములు తెలిపారు. అదేవిధంగా 11కెవి ఆమనగల్ రూరల్ లైన్ లలో మధ్యాహ్నం 2.00 గం.ల నుండి 5.00 గం.ల వరకు మేడిగడ్డ, సంకటొనిపల్లి లో విద్యుత్ అంతరాయం ఉంటుందనీ ఆయా ప్రాంత లవిద్యుత్ వినియోగదారులుసహకరించాలని ఆయన కోరారు.

# గిరిజన సమస్యలను పరిష్కరించండి

**జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ ను కోరిన యాచారం బిజెపి నేతలు**



యాచారం మేజర్ న్యూస్ ( మే 22): తెలంగాణ రాష్ట్రం లో గిరిజన సమస్యలను పరిష్కరించాలని జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ను మర్యాదపూర్వకంగా బిజెపి మండల అధ్యక్షుడు తాంద్ర రవీందర్. ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు సభావత్ గణేష్ నాయక్ కలిసి మాట్లాడారు. ఆయన స్పందించి గిరిజన సమస్యలపై తప్పకుండా న్యాయం చేస్తానని బిజెపి నేతలకు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో ఎస్టి రిజర్వేషన్లు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సప్పావత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం కేసు నమోదు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 22 )ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం వృద్ధుడు అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించి ఆమనగల్ ఎస్సై బలరాం తెలిపిన విరాలు ఇలా ఉన్నాయి. తెల్గమల్ల జంగయ్య 67 వృద్దుడు ఆమనగల్లు పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో తన కూతురు ఇంటికి ఈనెల 20 న వచ్చాడు. అనంతరం 21న ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బంధువుల, స్నేహితుల ఇండ్లలో వెతికిన ఆచూకీతెలియకపోవడంతో బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. జంగయ్య మానసిక స్థితి బాగాలేదని ఆచూకీ దొరికితే తమకు సమాచారం ఇవ్వాలని ఆమనగల్ పోలీసులు తెలిపారు.

# సాహితీ చంద్రిక ఆవిష్కరణ



ముషీరాబాద్ రవీంద్రభారతి మేజర్ న్యూస్ : పింగలి లక్ష్మీకాంతం శిష్యురాలు డాక్టర్.వులిగడ్డ విజయ లక్ష్మి కావడం విశేషమని ఓలేటి పార్వతీశం అన్నారు.రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్.కీవీ రమణా చారి సాహితీ చంద్రిక - వుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ఇది అక్షరా నంద చంద్రిక అన్నారు.పట్టుదలతో చదువుకుని తెలుగు సాహిత్యం లో రానించడం విశేషమని నేటికీ రచనలు కొనసాగించడం గొప్ప జీవ లక్షణమని అన్నారు.ఆధ్యాత్మిక సంచికలకు నేటికీ వ్యాసాలు రాయడం ఈ వులిబిడ్డ విశేషమని కెవీ అన్నారు.విజయ లక్ష్మిరాసిన వ్యాసాలు గొప్పగా వున్నాయని ఆలోచన కల్గిస్తున్నాయన్నారు.వృా ఎధాప్యం శాపమా? అనే అంశం పై రాసిన వ్యాసం గూర్చి కేవీ ప్రసంగించారు. మంచివ్యాసాలు ఈ ఆనంద చంద్రికలో ఉనాయన్నారు.పాకెట్ సైజ్ లో వుస్తకాలు రావాలని భక్తి దేశ భక్తి వుస్తకాలు రావాలని సూచించారు.ప్రభుత్వాలు వూనుకోవాలని కోరారు.డాక్టర్ ఎమ్ దత్తాత్రేయ శర్మ ఆచార్య వెలుదండ నిత్యానందరావు డాక్టర్ శంకర నారాయణ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.బండారుపల్లి రామచంద్ర రావు రఘుశ్రీ డాక్టర్ లలిత వాణి - సాహితీ జిగీష సంస్థ పాల్గొన్నారు.

## మహ్మాద్ క్యాప్ మార్ట్ స్కూల్,కాలేజ్ బ్యాగ్స్ ఎక్స్‌పో



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీలోని మదీనా సర్కిల్లోనున్న శతాబ్ది నాటి మహ్మద్ క్యాప్ మార్ట్ షోరూమ్ లో స్కూల్ మరియు కాలేజ్ బ్యాగ్స్ ఎక్స్పో ప్రారంభమైంది. ఇందులో భాగంగా బుధవారంనాడు షోరుంలో వివిధ బ్రాండ్ల పాఠశాల, కళాశాల బ్యాగ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యార్థులను ఆకట్టుకొనే రీతిలో ఈ బ్యాగ్ లను షోరూం నిర్వహాకులు తీసుకొచ్చారు. దీంతో ఈ బ్యాగ్ ల కొనుగోలుకు కస్టమర్ల కూడా ఎంతో ఉత్సాహం చూపారు. వివిధ కలర్స్ లో ఆకట్టుకొనే రీతిలో ఈ బ్యాగ్ లు ఉండటం విశేషం. ఈ సందర్భంగా మహ్మద్ క్యాప్ మార్ట్ స్టోర్ మేనేజింగ్ డైరెక్టర్ మహ్మద్ ఇలియాస్ బుఖారీ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ లైట్ వెయిట్, బ్రాండెడ్ బ్యాగులు రూ. 250 నుండి రూ.3500 రూపాయల వరకు వివిధ ధరల శ్రేణిలో ఆకట్టుకొనే బ్యాగ్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఏ షోరూంలో ఇవ్వని రీతిలో సరసమైన దరల్లో వీటిని తాము కస్టమర్లకు అందిస్తున్నామని ఆయన వెల్లడించారు.

## ఘనంగా దినేష్ జన్మదిన వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అభిమాని దినేష్ బుధవారం తన వుట్టినరోజు సందర్భంగా కే. ఎస్.ఆర్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి దినేష్ ని శాలువాతో సత్కరించి, ఆశీస్సులు అందించిన అనంతరం కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిత్య ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తన దృాఎష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృాఎషి చేస్తున్న తన అభిమానులకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1 వాసులు దాస్, సంతోష్, దయానంద్, సునీల్, సమద్, నాని, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల సర్వే యొక్క రెండవ ఎడిషన్‌ను విడుదల చేసిన హెూం క్రెడిట్ ఇండియా

హైదరాబాద్, మేజర్ న్యూస్ : ప్రముఖ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్స్ ప్రొవైడర్ యొక్క స్థానిక విభాగమైన హోమ్ క్రెడిట్ ఇండియా (హెచ్.సి.ఐ.ఎన్), తన అంతర్గత వార్షిక వినియోగదారుల సర్వే యొక్క రెండవ ఎడిషన్ను విడుదల చేసింది ది గ్రేట్ ఇండియన్ వాలెట్ స్టడీ: కీలకమైన ఆర్థిక అంశాల పట్ల వినియోగదారు ప్రవర్తన.ఢిల్లీ-ఎన్.సి.ఆర్, ముంబై, కోల్కతా, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, అహ్మదాబాద్, వూణే, లక్నో, జైవూర్, భోపాల్, పాట్నా, రాంచీ, చండీగఢ్, డెహ్రాడూన్, లూథియానా మరియు కొచ్చితో సహా 17 నగరాల్లో గ్రేట్ ఇండియన్ వాలెట్ అధ్యయనం నిర్వహించబడింది. 18-55 సంవత్సరాల వయస్సుగల ప్రజలు, వారి అధ్యయనం కోసం శాంపుల్ సైజు సుమారుగా 2500 మంది, వారి వార్షిక ఆదాయం రూ. 2 లక్షల నుండి రూ. 5 లక్షల మధ్య ఉంటుందని అంచనా.కనుగొన్న విషయాలపై మాట్లాడుతూ, హోమ్ క్రెడిట్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ ఆశిష్ తివారీ ఇలా అన్నారు: గ్రేట్ ఇండియన్ వాలెట్ అధ్యయనం మా దిక్సూచిగా పనిచేస్తుంది, ప్రతి సంవత్సరం వినియోగదారుల ఆర్థిక ప్రవర్తన తీరు యొక్క సంక్లిష్టమైన వివరణాత్మక దృా ఎశ్యం ద్వారా మాకు మార్గనిర్దేశం చేస్తుంది. అంతర్లీనంగా ఉన్న వివిధ ప్రవర్తనా ధోరణులను పరిశోధించడం ద్వారా, మేము గృాఎహ ఆర్థిక స్థిరత్వం మరియు ఆర్థిక లావాదేవీలలో సాంకేతికతతో ముడిపడి ఉన్న సంభావ్య ప్రమాదాలపై విలువైన లోలోపలి పరిజ్ఞానాన్ని పొందుతాము. ఈ సంవత్సరం అధ్యయనం బలమైన ఆర్థిక వృాఎద్ధి కారణంగా అర్బన్ మరియు సెమీ-అర్బన్ వినియోగదారు లలో మొత్తం ఆర్థిక శ్రేయస్సులో పెరుగుదలను ప్రతిబింబిస్తుంది, వివిధ జనాభా మరియు ఇతర విభాగాలలో వినియోగదారుల మనోభావాలు, వివిధ ఖర్చు విధానాలు మరియు వారి పొదుపు అలవాట్లపై స్పష్టమైన అంతర్దృాఎష్టిని తెలియ జేస్తుంది.ది గ్రేట్ ఇండియన్ వాలెట్ అధ్యయనాల ఆంచనా ప్రకారం, ప్రస్తుత స్థితి మరియు భవిష్యత్తు అవగాహన ఆంచనా ప్రకారం, అర్బన్ మరియు సెమీ - అర్బన్ వినియోగదారుల మధ్య ఆర్థిక సంక్షేమ సూచిక గత సంవత్సరం కంటే పెరిగింది. 52% మంది వినియోగదారులు తమ ఆదాయం గత సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరంలో పెరిగిందని చెప్పారు, అయితే 74% మంది వినియోగదారులు రాబోయే సంవత్సరం నాటికి తమ ఆదాయం పెరుగుతుందని భావిస్తూ ఉన్నారు. రాబోయే సంవత్సరంలో తాము మరింత (66%) పొదువు చేయగలమని మరియు మరింత పెట్టుబడి (66%) పెట్టగలమని మూడింట రెండు వంతుల మంది పేర్కొన్నారు. వినియోగదారుల సెంటిమెంట్లో ఈ తేలికైన మరియు ఆర్థిక వ్యవస్థలో అభివృాఎద్ధి పథం ద్వారా ఆజ్యం పోసింది, సంపాదన సామర్థ్యంలో పెరుగుదల మరియు ఆదాయ వృాఎద్ధిపై సానుకూల అవగాహన ఉంటుందని వినియోగదారులు తమ అభి ప్రాయాన్ని తెలియ జేశారు.




## ఆల్వాల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భాగ్య రెడ్డి వర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆల్వాల్ లోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమం లో పాత్రికేయులు భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితజాతి చైతన్యానికి, దళితుల వికాశానికి అలుఎరుగని పోరాటం చేసిన మహ నీయుడు భాగ్యరెడ్డి వర్మ అనికొనియాడారు. ఇప్పటికి చాదర్ ఘాట్ రోడ్ లోని ఆది హిందూ భవన్లో బాలికల పాఠశాలను నెలకొల్పారని,. అట్టి పాఠశాలని ప్రస్తుతం వారి వారసులు కొనసాగిస్తున్నారన్నారు.. ఈ కాఫ్యక్రమంలో అధ్యక్షులు రాములు, మధుసూదన్ రెడ్డి, ఆస శ్రీ రాములు, చంద్ర శేఖర్, మల్లేష్, నరేందర్ రెడ్డి, ఉపేందర్, శివకుమార్, సురేందర్ రెడ్డి, అనిల్ రాజు పాల్గొన్నారు.

## కాశ్మీర్ అందాలతో సమ్మర్ ఉత్సవ మేళా

### ఐమాక్స్ పక్కన హెచ్ఎండిఏ మైదానంలో సమ్మర్ ఉత్సవ్ మేళా ప్రారంభం



హైదరాబాద్,మేజర్ న్యూస్ : నగరవాసులకు కాశ్మీర్ అందాలను పరిచయం చేస్తూ అత్యంత అద్భుతంగా ఏర్పాటుచేసిన సమ్మర్ ఉత్సవ్ మేళా బుధవారం సాయంత్రం ప్రారంభమైంది. కాశ్మీర్ మంచు కొండల్లోని అద్భుత సన్నివేశాలను కళ్లకు కట్టినట్లు పరిచయం చేస్తూ ఐమాక్స్ పక్కన, హెచ్ఎండిఏ మైదానంలో ఏర్పాటుచేసిన సమ్మర్ ఉత్సవ్ మేళ నగరవాసులను అలరించేందుకు సిద్ధమైంది. గత 20 సంవత్సరాలుగా ప్రతి ఏటా వివిధ ప్రత్యేక అనుభూతులను పరిచయం చేస్తూ, కొనసాగుతూ వస్తున్న సమ్మర్ ఉత్సవ్ మేళ ఈ సంవత్సరం కాశ్మీర్ అందాలను పరిచయం చేయడంతో పాటు, మైనస్ డిగ్రీ చలిలో ఎగ్జిబిషన్ ప్రవేశ ద్వారం, ప్రత్యేక టన్నుల్ గుండా వెళ్తూ కాశ్మీర్ అందాలను తిలకించేలా నిర్వాహకులు మిర్జా రఫీక్ బేగ్ అద్భుతంగా ఏర్పాట్లు చేశారు. వీటితోపాటు అమ్యూజ్మెంట్ రైడ్స్, వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన వ్యాపారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. కుటుంబ సమేతంగా నగరవాసులను సమ్మర్ ఉత్సవ్ మేళా ఆకట్టుకుంటుందని నిర్వాహకులు తెలిపారు. సమ్మర్ ఉత్సవ్ మేళా ప్రారంభోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, హెచ్ఎండిఏ, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులకు నిర్వాహకులు మిర్జా రఫీ బేగ్ ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలిపారు. కాశ్మీర్ అందాలను నగరవాసులకు మరింత చేరువ చేస్తున్న ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమ్మర్ ఉత్సవ్ మేళా ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్ర 11 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని నగరవాసులు ఉపయోగించుకోవాలని మిర్జా రఫీక్ బేగ్ తెలిపారు.



## మందుబాబులకు రెండు రోజుల జైలు శిక్ష

ఎల్బీనగర్,మేజర్ న్యూస్: ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు 1) మట్టపల్లి సంతోష్, కరివిరాల, నల్గొండ జిల్లా, 2) పాశం రఘు, రాయిచూర్, మహబూబ్ నగర్, 3) గుజ్జర్ సుఖ్ వీర్ సింగ్, అహ్మదాబాద్, గుజరాత్ , మద్యం సేవించి వాహనం నడువుతూ పట్టు పడ్డారు(2వ సారి). వీరిని 6 , హాజరు పరుచగా రంగారెడ్డి జిల్లా జడ్జి గోపిక నాగ శ్రావ్య మందుబాబులకు రెండు రోజుల జైల్ శిక్ష విధించారని ఎల్బీనగర్ ట్రాఫిక్ సిఐ జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడుపరాదు, నడిపిన వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపడుతున్న పనులను 30లోగా పూర్తి చేయాలి

● ఏకరూప ( యూనిఫామ్ ) దుస్తుల తయారీలో నాణ్యత పాటించాలి ● జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ● వరి ధాన్యం సేకరణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ● పెద్దేముల్ మండలంలో పర్యటించిన కలెక్టర్ నారాయణ రెడ్డి



పాఠశాలలో పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

తాండూరు,మేజర్‌న్యూస్(మే22)ః అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపడుతున్న పనులను మే 30లోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం ఆయన పెద్దేముల్ మండలం మన్‌సాన్‌పల్లి,మంబాపూర్ ప్రాథమిక పాఠశాలల ప్రాంగణాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా చేపడుతున్న పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మ ఆదర్శ పాఠశాల కింద వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలల ఆవరణలో చేపట్టిన పనులను పరిశీలిస్తూ మొదటి ప్రాధాన్యతగా మౌలిక సౌకర్యాలు అయిన మంచి నేటి సౌకర్యం, టాయిలెట్స్ మరమ్మత్తులు, విద్యుత్తు పనులను చేపట్టాలన్నారు. పాఠశాలల్లో చేపట్టవలసిన పనులను మంజూరు అయిన నిధుల ద్వారా పక్కగా పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. చేపడుతున్న పనులన్నీ నాణ్యతగా ఉండాలని అదేవిధంగా వర్షాలు కురిసే సమయాల్లో లీకేజీలు ఉంటే సరి చేసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాలల్లో చేపడుతున్న పనులన్నింటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అత్యవసరమైన పనులను గుర్తించి వాటిని చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

★ఏకరూప ( యూనిఫామ్ ) దుస్తుల తయారీలో నాణ్యత పాటించాలి...

మంబాపూర్ లోని అపూర్వ లేడీస్ టైలర్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులచే ఏకరూప దుస్తులు ( స్కూల్ యూనిఫామ్) తయారు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ నారాయణ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని విద్యార్థులకు సంబంధిత పాఠశాలలో తీసుకున్న కొలతల ఆధారంగా ఆ దుస్తులను తయారు చేయాలని తెలిపారు. దుస్తుల తయారీలో నాణ్యతను తప్పక పాటించాలని ఆయన సూచించారు.

★వరి ధాన్యం సేకరణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి....



వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వరి ధాన్యాన్ని సేకరించాలని కలెక్టర్ నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంబాపూర్ పరిధిలోని వరి ధాన్యం సేకరణ కేంద్రాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... 17 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్స్ కు చేరవేయాలన్నారు. ఇప్పటికే 20వేల మెట్రి టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. 18 వేల మెట్రిక్ టన్నులకు సంబంధించి చెల్లింపులకు సిద్ధంగా ఉంచామని తెలిపారు. రైతుల ఖాతాల్లోకి నగదును వెంట వెంటనే జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వరి ధాన్యం సేకరణ కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. వరి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు వాహనాలను కూడా అందుబాటులో తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, జిల్లా మేనేజర్ సుగుణబాయి, డిఆర్‌డిఓ శ్రీనివాస్, డి డబ్ల్యుఓ, మండల ప్రత్యేక అధికారి జ్యోతి పద్మ, మండల తహసిల్దార్ కిషన్ నాయక్, ఎంపీడీవో జర్నప్ప, పంచాయతీరాజ్ ఏఇ సిద్ధార్థ, పాఠశాలల ప్రధానోపాధ్యా యులు షరీఫుద్దీన్, రవీందర్, పంచాయతీ కార్యదర్శులు సంజీవ, సుజిత్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## సామాజిక వివక్షపై అలుపెరగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ

● షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్
● ఘనంగా భాగ్యరెడ్డి వర్మ 136వ జయంతి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 22)ః
సామాజిక వివక్షపై అలుపెరగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త శ్రీ యం. వి. భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జి.వినోద్ కుమార్ అన్నారు.దళిత వైతాళికుడు, సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ 136వ జయంతిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఘనంగా జరుపుకున్నారు. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో శ్రీ యం.వి. భాగ్యరెడ్డి చిత్రపటానికి అధికారులు,సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి జి. వినోద్ కుమార్ మాట్లాడుతూ... భాగ్యరెడ్డి వర్మ హైదరాబాద్ సంస్థానంలో దళిత బాలికల పాఠశాలను స్థాపించి విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. అంటరాని కులాల ఉద్ధరణకు మన్య సంఘాన్ని ఏర్పాటు చేశారన్నారు. సామాజిక వివక్షపై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అన్నారు. వారి జీవితం అందరికీ స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందన్నారు. స్వాతంత్ర్యం రాకముందే సమాజంలో నెలకొని ఉన్న వివక్షతలు, అసమానతలు, మూఢనమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రహదారులను ఆక్రమించి వ్యాపారం చేయవద్దు



చిరు వ్యాపారులతో మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మే 22): పట్టణంలో రహదారులను ఆక్రమించి వ్యాపారం చేయవద్దని ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులను మున్సిపల్ సిబ్బందితో కలిసి సీఐ పరిశీలించి చిరువ్యాపారులను కలిసి మాట్లాడారు. రహదారిపై వ్యాపారం చేయడంవల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయన్నారు. ప్రయాణ సమయంలో ఎంతో మంది ఎన్నో రకాల ఇబ్బందులతో ఆస్పత్రుల వంటి వాటికి బయలుదేరుతారని, రహదారిపై వ్యాపారం చేసి ట్రాఫిక్ సమస్యలను సృష్టించవద్దన్నారు. అనంతరం రహదారిపై ఏర్పాటు చేసిన వ్యాపారాలను మున్సిపల్ కార్యాలయ సిబ్బందితో కలిసి తొలగించారు. ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృత్తం చేయవద్దని హితవు పలికారు.

## గంధంగూడలోని కొత్త చెరువు గ్రామకంఠం స్థలాలను కాపాడాలని కలెక్టర్‌ను కోరిన యువజన కాంగ్రెస్ నాయకులు



కలెక్టర్ కార్యాలయం ఎదుట యువజన కాంగ్రెస్ నాయకులు

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 22) : గంధంగూడ కొత్త చెరువు గ్రామ కంఠం స్థలాలను కాపాడాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకను రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భోగాల శ్రీనివాస్‌లు కోరారు. ఈమేరకు బుధవారం వారు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గంధంగూడ గ్రామంలోని గ్రామకంఠంకు చెందిన 760 గజాల ప్రభుత్వ స్థలాన్ని గిరిధరి కన్‌స్ట్రక్షన్స్ వారు ఆక్రమించుకొని రేకుల షెడ్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. త్వరలోనే గ్రామ కంఠం స్థలంలో నిర్మాణాలు చేపట్టడానికి రంగం సిద్ధం చేశారని వెల్లడించారు. ఈ స్థలం విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.5 కోట్ల పైనే ఉంటుందని తెలిపారు. ఇంత విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని వెల్లడించారు. దీంతో పాటు ఎంతో చరిత్ర కలిగిన గంధంగూడ గ్రామంలోని సర్వే నెంబర్ 66 లోని 4.13 ఎకరాల కొత్త చెరువు అన్యాక్రాంతమైందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ చెరువును కాపాడాలని గతంలో గండిపేట్ మండల తహశీల్దార్, ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు చెరువును కబ్జా చేసిన వారికి వత్తాసు పలుకడంతో చేసేది లేక కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని వివరించారు. ఈ మేరకు కలెక్టర్ స్పందించి చెరువును పరిరక్షించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## క్రీడలు యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

● యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు హీరాసింగ్‌నాయక్



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు హీరాసింగ్ నాయక్

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 22):
క్రీడాపోటీలు యువతలో స్నేహభావం పెంపుకు ఎంతగానో దోహదం చేస్తాయని యువజన కాంగ్రెస్ కడ్తాల్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్ అన్నారు. గ్రామీణ క్రీడాకారులంతా తమలోని ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయస్థాయిల్లో రాణించేలా పట్టుదలతో కృషిచేయాలని ఆయన కోరారు. కడ్తాల్ మండలం మైసిగండిలో బుధవారం ఏర్పాటుచేసిన జూనియర్ క్రికెట్ టోర్నమెంట్ కు హీరాసింగ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారుల అభ్యున్నతికి తగిన తోడ్పాటునందిస్తుందని, అందివచ్చిన అవకాశాలను క్రీడాకారులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవహర్‌లాల్‌నాయక్ , రెడ్యనాయక్, కిషన్, రాము, తులసిరామ్, యాదగిరి, శంకర్, రవి, టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## 24న ఇసుక వేలం పాట

★ తాసిల్దార్ తారా సింగ్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మే 22)ః తాండూరు మండలంలో సీజ్ చేసిన 101 ట్రాక్టర్ల ఇసుకకు ఈనెల 24న బహిరంగ వేలం నిర్వహిస్తు న్నట్లు తాండూరు తహసీల్దార్ తారాసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని చెనిగేష్పూర్ గ్రామ పరిధిలో ఉన్న సర్వేనెంబ 5-83లో తవ్వకాలు జరిపిన 101 ట్రాక్టర్ల ఇసుకను ఆర్‌ఎస్ఐ సమక్షంలో సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సీజ్ చేసిన ఇసుకను వాల్టా చట్టం మేరకు బహిరంగ వేలం వేయడం జరుగుతుందని వెల్లడించారు. 24న (శుక్రవారం) ఉదయం 11గంటలకు ఇసుక సీజ్ చేసిన సర్వేనెంబర్లోనే బహిరంగ వేలం వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇసుకను దక్కించుకునేందుకు ఆసక్తిగల । వారు వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు. నిర్ణయించిన ధర ప్రకారం బిడ్ మొత్తం వసూలు చేయడం జరుగుతుందన్నారు.